క్లుప్తంగా

ప్రభుత్వ వైద్యశాలకు న్యూరో సైక్రియాట్రిస్ట్ నియామకం

యర్రగొండపాలెం: స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు ఒంగోలు రిమ్స్ నుంచి న్యూరో సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కె.చంద్రశేఖర్ గురువారం వస్తున్నారని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయన అదుబాటులో ఉంటారని, తలనొప్పి, మెదడుకు సంబంధించిన వ్యాధులు ఉన్న వారు, మద్యపానం వ్యసనం నుంచి విముక్తి పొందుగోరు వారు, నరాల బలహీనత, మానసిక వ్యాధులు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

దర్శి: మండలంలోని బొట్లపాలెం గ్రామంలో దళిత మహిళలపై హత్యాయత్నానికి పాల్పడిన గంగిరెడ్డి బ్రహ్మారెడ్డి, ఆయన భార్య పుల్లమ్మను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ, ఐద్వా, కేవీపీఎస్, ఏఐటీయూసీ, డీహెచ్‌పీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దర్శిలోని గడియార స్తంభం సెంటర్‌లో బుధవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు తాండవ రంగారావు, సందు వెంకటేశ్వరరావు, ఆర్.కరుణానిధి, జూపల్లి కోటేశ్వరరావు, రమేష్ తదితరుల పాల్గొన్నారు.

అర్హులకు ఓటు హక్కు ఉండాలి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తహసీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సాయితీ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ఓటుహక్కుపై బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ విలువైన ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వెళ్లి ఈకేవైసీ చేయించిన వలంటీర్


బయోమెట్రిక్ వేయిస్తూ..

బేస్తవారిపేట: పూసలపాడుకు చెందిన వలంటీర్ మద్దుల వెంకటేశ్వరరెడ్డి హైదరాబాద్ వెళ్లి విద్యార్థులకు సంబంధించి విద్యా దీవెన ఈకేవైసీ కోసం బయోమెట్రిక్ చేయించాడు. గ్రామానికి చెందిన బొల్లా నితీష్‌కుమార్‌రెడ్డి ఇంటర్న్‌షిప్ కోసం హైదరాబాద్ వెళ్లాడు. డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మద్దుల వెంకట లక్ష్మికి రైస్‌కార్డు, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాడు.


ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున నుంచి అవార్డు అందుకుంటున్న శ్రీనివాసనాయక్


సీఐ భీమానాయక్‌ను సన్మానిస్తున్న హరిహరరావు, తదితరులు


డాక్టర్ రాహుల్‌ను సన్మానిస్తున్న కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు

పురస్కార గ్రహీతలకు అభినందనలు

మార్కాపురం:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నుంచి ఇండియన్ పోలీసు మెడల్ అందుకున్న డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాగార్జున నుంచి సేవా పురస్కారం అందుకున్న సీఐ భీమానాయక్‌ను బుధవారం షిరిడీ సాయిబాబా మందిర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పేరం సత్యనారాయణ, గోపాలుని హరిహరరావు, కమిటీ సభ్యులు సన్మానించారు. మార్కాపురం డీవైఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్‌ను బుధవారం ఎమ్మెల్యే కేపీ సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు అభినందించారు.

సబ్‌కలెక్టర్‌కు అభినందనలు

మార్కాపురం: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పురస్కారం అందుకున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌ను వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల కన్వీనర్ పత్తి రవిచంద్ర అభినందించారు. బుధవారం సబ్‌కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పశ్చిమ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించి మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

రాచర్ల: స్థానిక ఎంపీడీవో కవితా చౌదరికి ఒంగోలులో నిర్వహించిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, కలెక్టర్ దినేష్ కుమార్ చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. బుధవారం గంగంపల్లె, కాలువపల్లె గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుతో పాటు వివిధ శాఖల మండల అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు.

ఆర్ఐఓకు సన్మానం

కంభం: విధి నిర్వహణలో నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్నందుకే ఇంటర్మీడియెట్ బోర్డు ఆర్ఐఓ సైమన్ విక్టర్ జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారని కళాశాల అధ్యాపకులు తెలిపారు. జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికైన ఆయన్ను బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో బాధ్యతల అమలులో అనేక సవాళ్లు, ప్రతి బంధకాలు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని నీతి, నిజాయితీతో వ్యవహరిస్తే ప్రజల మెప్పు పొంది కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. అధ్యాపకులు జాహ్నవి, మురళీకృష్ణ పాల్గొన్నరు.

ఆర్ఐఓకు సన్మానం

కంభం: విధి నిర్వహణలో నిజాయితీగా, నిబద్ధతతో పనిచేస్తున్నందుకే ఇంటర్మీడియెట్ బోర్డు ఆర్ఐఓ సైమన్ విక్టర్ జిల్లా స్థాయిలో ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారని కళాశాల అధ్యాపకులు తెలిపారు. జిల్లా స్థాయి ఉత్తమ అధికారిగా ఎంపికైన ఆయన్ను బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో బాధ్యతల అమలులో అనేక సవాళ్లు, ప్రతి బంధకాలు ఎదురవుతాయని, వాటిని ఎదుర్కొని నీతి, నిజాయితీతో వ్యవహరిస్తే ప్రజల మెప్పు పొంది కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. అధ్యాపకులు జాహ్నవి, మురళీకృష్ణ పాల్గొన్నరు.

బేస్తవారిపేట: పంచాయతీరాజ్‌శాఖ ఏఈ బి.శ్రీనివాసనాయక్ ఉత్తమ అవార్డును అందుకున్నారు. మంగళవారం ఒంగోలులో జరిగిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్‌లు ఉత్తమ అవార్డు అందుకున్న శ్రీనివాసనాయక్‌ను అభినందించారు.

కంభం: స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో గైనకాలజిస్టుగా పనిచేస్తున్న డాక్టర్ దేశావత్ లక్ష్మీబాయి ఉత్తమ వైద్యురాలి అవార్డు అందుకున్న నేపథ్యంలో బుధవారం స్థానిక ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి వైద్యురాలిని సన్మానించారు. అవార్డు గ్రహీతను వైద్యశాల సిబ్బందితో పాటు పలువురు అభినందించారు. సూపరింటెండెంట్ డాక్టర్ శివనాయక్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సర్వేయర్‌కు సన్మానం

తర్లుపాడు: స్వాతంత్య్ర దిన వేడుకల్లో భాగంగా ఒంగోలులో ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న సీతానాగులవరం గ్రామ సర్వేయర్ బి.మణికృష్ణను బుధవారం సర్పంచ్‌లు, సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. సూరేపల్లి సర్పంచ్ నవ్య, సీతానాగులవరం సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ రేగుల అంకమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సబ్‌కలెక్టర్ సేథు మాధవన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రవిచంద్ర


ఆర్ఐఓను సన్మానిస్తున్న అధ్యాపకులు


వైద్యురాలిని సన్మానిస్తున్న ఎస్ఐ, సిబ్బంది


సర్వేయర్ మణికృష్ణను సన్మానిస్తున్న సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది


డాక్టర్ రాహుల్


పొదిలి సీఐ రాఘవేంద్ర


హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్


ఏపీఓ మాణిక్యం


సీసీ కృష్ణారెడ్డి

ఉత్తమ సేవలకు పురస్కారం

మార్కాపురం/మార్కాపురం రూరల్: విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులకు మంగళవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇతర జిల్లా అధికారుల చేతులమీదుగా అవార్డులు అందజేశారు. డీఎల్‌డీఓ సాయికుమార్, మార్కాపురం సీఐ భీమానాయక్, డీవైఎంహెచ్ఓ డాక్టర్ రాహుల్ మంత్రి నుంచి అవార్డులు పొందారు.

పొదిలి/పొదిలి రూరల్: పొదిలి సీఐ రాఘవేంద్ర, ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, ఈఓఆర్డీ కె.రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఓ మాణిక్యరావు, సీసీ వాకా కృష్ణారెడ్డి, ఏపీఎం మాణిక్యరావుఅవార్డులు అందుకున్నారు.

కొనకనమిట్ల: బచ్చలకూరపాడు జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికవగా సర్పంచ్ మెట్టు రమణమ్మకు ప్రశంస పత్రం అందజేశారు. కొనకనమిట్ల పీహెచ్‌సీ డాక్టర్ ఎస్పీ బాలయ్య, వైఎస్సార్ క్రాంతి పథం సీసీలు రాజయ్య, రామయ్యను ఉత్తమ అవార్డులు వరించాయి.

తర్లుపాడు: మండలంలోని సీతానాగులవరం గ్రామ సచివాలయంలో గ్రామ సర్వేయర్ డి.మణికృష్ణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.


పొదిలి ఎంపీడీఓ శ్రీకృష్ణ


సీసీ రాజయ్య


సీసీ రామయ్య


డాక్టర్ బాలయ్య


సర్వేయర్ మణికృష్ణ

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు

అర్ధవీడు (కంభం): ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఖర్చు తగ్గించుకోవడంతో పాటు ఆరోగ్యకర పంటలు పండించవచ్చని మండల వ్యవసాయాధికారి మహ్మద్ అన్నారు. మండలంలోని మాగుటూరు యూనిట్ పరిధి యాచవరంలో బుధవారం ఎస్సీ రైతులకు పీఎండీఎస్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి ఆరోగ్యం బాగుంటే మన ఆరోగ్యం మన పిల్లల ఆరోగ్యం బాగుంటుందన్నారు. రైతులందరూ రాబోయే రోజుల్లో పకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాల కిట్‌లను 22 మంది దళిత మహిళా రైతులకు అందజేశారు. సర్పంచ్ పీరయ్య, రైతులు పాల్గొన్నారు.

మేకలవారిపల్లిలో లేగదూడల ప్రదర్శన

తర్లుపాడు: మండలంలోని మేకలవారిపల్లిలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన బుధవారం నిర్వహించారు. పశువులకు గర్భధారణ, మేలుజాతి పశుసంపద తయారుచేయడంపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కాలేషా మాట్లాడుతూ.. రైతులు కృత్రిమ గర్భోత్పత్తికి, లేగదూడల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పశువుల్లో గొంతువాపు వ్యాధి, గాలికుంటు, నట్టల నివారణలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పావలా వడ్డీపై పశుపోషకులకు ప్రభుత్వం పశువులు, గొర్రెలు, మేకలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పశుపోషకులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్, కాల్షియం టానిక్, లివర్ టానిక్‌ను అందజేశారు. మందా కొండారెడ్డి, మందా సుబ్బారెడ్డి, మందా శివారెడ్డి, మందా వెంకటరెడ్డి, మార్కాపురం ఏడీ నాయక్, పశు వైద్యాధికారులు లీనాగ్రేస్, డాక్టర్ నందన, డాక్టర్ జె.సౌజన్య, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

తాళ్లూరు (ముండ్లమూరు): పెసర పంట సాగుచేసిన రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని బొద్దికూరపాడు గ్రామంలో పెసర పంటను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసర పంటను అన్ని రకాల భూముల్లో సాగుచేయవచ్చన్నారు. కందిలో అంతరపంటగా వేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం పెసరలో తెగుళ్ల నివారణకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏఈఓ నాగరాజు, వీఏఏ అజ్మీర్, రైతులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక


34 ఏళ్ల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పెద్దదోర్నాల: వారంతా 34 ఏళ్ల నాటి చిన్ననాటి మిత్రులు. కొన్నేళ్ల క్రితం వరకు చదువుల తల్లి ఒడిలో ఒకరినొకరు కల్మషం లేకుండా చదువుకున్న పూర్వ విద్యార్థులు. కాలక్రమంలో బరువులు, బాధ్యతలు నెత్తిన వేసుకుని తలో ప్రాంతంలో స్థిరపడిన నాటి చిన్ననాటి మిత్రులు. మండల కేంద్రంలోని కొందరు మిత్రుల సహకారంతో వారంతా స్థానిక ఓ ప్రైవేట్ అతిథి గృహంలో ఆప్యాయంగా కలుసుకున్నారు. చిన్ననాటి మిత్రులను చూడగానే ఆప్యాయంగా ఒకరినొకరు వారి వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల చదువులు, వారి ఉద్యోగాలతో పాటు తమ మిత్రుల ఆరోగ్య పరిస్థితులను అడిగి 8 గంటల పాటు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రెండు బీరువాలను బహూకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అందరూ ఆనందంగా పాలు పంచుకున్నారు. ఎప్పుడో 34 సంవత్సరాల క్రితం విడిపోయిన తాము మళ్లీ ఇన్నాళ్లకు కలుసుకోవటం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థి రంగ హరిబాబు పేర్కొన్నారు. నాటి విద్యార్థులు షేక్ మహబూబ్‌బాషా, షేక్ రఫీ, రంగహరిబాబు, వాలె హనుమంతు, వెచ్చా రామకృష్ణ, బరిగెల ప్రసాద్, లక్ష్మీకుమారి, సునీత, బెట్టి, అనంతలక్ష్మి, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రాచర్ల: మండలంలోని అనుములపల్లె, పోతంశెట్టిపల్లె గ్రామాల్లో గురువారం ఉదయం 10 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మండల అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మద్దిశెట్టి


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: నా భూమి–నా దేశం కార్యక్రమంలో భాగంగా దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. జాతీయ నాయకులు, స్వాతంత్య్ర సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వన్‌టైం సెటిల్‌మెంట్ వరం లాంటిది

- దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


లబ్ధిదారులకు ఓటీఎస్ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: వన్‌టైం సెటిల్‌మెంట్ అనేది లబ్ధిదారులకు వరం లాంటిదని దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం వన్‌టైం సెటిల్‌మెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గృహ నిర్మాణాలకు గతంలో రుణాలు తీసుకున్న 175 మందికి వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా రుణమాఫీ చేసి ఆ పత్రాలతో పాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో రుణాలు తీసుకుని నివాసాలు ఏర్పాటు చేసుకుని ఇబ్బందులతో ఆ రుణాలు చెల్లించలేని వారికి ఇది మంచి అవకాశమని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు సంతోషంగా గృహ రుణమాఫీ పత్రాలు తీసుకుని జగనన్నను కీర్తిస్తున్నారని చెప్పారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనకు మించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా ఉంటున్నారనడంలో ఎటువంటి సదేహం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, డీఈ ఎస్కే షాకీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

- కొనకనమిట్ల ఎస్సీ కాలనీవాసుల హర్షం


మంచినీటి సరఫరాను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

కొనకనమిట్ల: స్థానిక ఎస్సీ కాలనీలో మంచినీటి సమస్య ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చొరవతో పరిష్కారమైంది. దీంతో కాలనీ వాసులంతా హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్య వేధిస్తుండటంతో కాలనీవాసులు ఎమ్మెల్యే కేపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే తన ఫండ్స్ నుంచి వెంటనే రూ.3 లక్షల నిధులు మంజూరు చేశారు. ఎస్సీ కాలనీలో రెండు డీప్ బోర్లు వేసి, నీటిని ఓవర్ హెడ్ ట్యాంక్‌కు మళ్లించి, కుళాయిల ద్వారా ఇంటింటికీ మంచి నీరు సరఫరా అయ్యేలా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నారాయణస్వామి చర్యలు చేపట్టారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఉడుముల

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, స్థానిక సర్పంచ్ శిగినం లక్ష్మీతిరుపతమ్మ, ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ దిబ్బారెడ్డితో కలిసి డీప్ బోర్లను ప్రారంభించారు. కుళాయిల ద్వారా మంచి నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కర్యాదర్శి కె.రాజకుమారి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పునుగోటి కొండారెడ్డి, గ్రామ కన్వీనర్ యక్కంటి తరుపతిరెడ్డి, పార్టీ నాయకులు పగడాల తిరుపతిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శిగినం కొండయ్య, సీసీకె ఆర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అగ్రహారంలో ఎస్ఎస్‌జీ సెంట్రల్ టీం పర్యటన

కురిచేడు: మండలంలోని బోధనంపాడు సచివాలయం పరిధిలోని ఎస్ఎస్‌పీ అగ్రహారం పంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ (ఎస్ఎస్‌జీ) 2023 కింద బుధవారం సెంట్రల్ టీం పర్యటించింది. జిల్లాలోని 38 మండలాల్లో 26 గ్రామ పంచాయతీలు ఎస్ఎస్‌జీ 2023 కింద ఎంపికవగా వాటిలో మండలంలోని ఎస్ఎస్‌పీ అగ్రహారం ఎంపికవడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ పాఠశాలలు, దేవాలయాలు, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, ప్రభుత్వ గృహాలను పరిశీలించిన సెంట్రల్ టీం.. సంతృప్తి వ్యక్తం చేసింది. టీంలో చక్రధర్, ఎస్బీఎం స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్, పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛభారత్ మిషన్ కో ఆర్డినేటర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశ్వశాంతి కోసం గాయత్రి యజ్ఞం


గాయత్రి యజ్ఞం చేస్తున్న నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: విశ్వశాంతి కోసం గాయత్రి యజ్ఞం నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే పిడతల సాయికల్పనారెడ్డి తెలిపారు. అమావాస్య సందర్భంగా పట్టణంలోని కాశినాయన నగర్ గాయత్రి మాత ఆలయంలో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో బుధవారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయత్రి యజ్ఞంతో సకల శుభాలు సంతరించుకుంటాయన్నారు. దేవతలు సంతోషించి యావత్తు మానవాళికి శుభాలు కలుగజేస్తాయన్నారు. ఈ సందర్భంగా గాయత్రి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. రామకృష్ణ ధ్యాన మందిరం నిర్వాహకులు పి.హనుమంతారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్‌యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి, గాయత్రి పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను పరిశీలించిన తహసీల్దార్

గిద్దలూరు రూరల్: మండలంలోని ఎస్.బయనపల్లె క్రిస్టియన్ శ్మశాన వాటికకు వెళ్లేందుకు దారి లేక పోవడంతో స్థానిక తహసీల్దార్ డి.సీతారామయ్య బుధవారం ఆ గ్రామంలోని శ్మశాన స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలోని కొందరు క్రిస్టియన్స్ శ్మశానానికి వెళ్లేందుకు దారి సక్రమంగా లేదని స్పందనలో అర్జీ దాఖలు చేశారు. ఆ మేరకు తహసీల్దార్ వచ్చి పరిశీలించారు. గ్రామంలో మరో అనువైన స్థలాన్ని పరిశీలించి శ్మశానానికి స్థలం కేటాయించాలని తహసీల్దార్ నిర్ణయం తీసుకున్నారు.